



కేతవరంలో మద్దిలేటి భౌతికకాయం వద్ద నివాళులర్పిస్తున్న ఎంఏ.గఫూర్, గౌస్‌దేశాయ్, ఇతర నాయకులు

ఈఏడాదైనా...

పరిష్కరిస్తారా..?

- జిల్లాను వెంటాడుతున్న సమస్యలు
- పరిష్కారం వైపు ప్రజల ఆశలు



చిప్పగిరి మండలం నుంచి వలస వెళ్తున్న నేమకల్లు గ్రామస్తులు

ప్రజాశక్తి-కర్నూలు ప్రతినిధి

కర్నూలు జిల్లాలో సాగునీటి ప్రాజెక్టులకు అడుగులు ఇటుకంతైనా పడటం లేదు. దీంతో కరవు, వలసలు ఆగడం లేదు. దానికి తోడు జిల్లాలో సమస్యలు కూడా తీవ్ర స్థాయిలో ఉన్నాయి. పాత ఏడాది గతించి కొత్త ఏడాదిలోకి అడుగుపెట్టిన నేపథ్యంలో ఈ కొత్త ఏడాదిలోనైనా పాలకులు జిల్లాలోని సమస్యల వైపు చూస్తారేమో అని జిల్లా వాసులు ఆశతో ఎదురుచూస్తున్నారు..

• తప్పని వలస వెతలు

ఏళ్లు గడుస్తున్నా జిల్లాలోని పశ్చిమ ప్రాంతంలో వలస వెతలు తప్పడం లేదు. ఉన్న ఊర్లో ఉపాధి లేకపోవడంతో పొట్ట చేతపట్టుకుని ఇతర పట్టణాలకు, నగరాలకు తరలిపోతున్నారు. కోసిగి, ఎమ్మిగనూరు, మంత్రాలయం, ఆదోని, హొళగుంద, ఆలూరు, కోడుమూరు మండలాల నుంచి ఈ ఏడాది కూడా వలసలు ప్రారంభమయ్యాయి. తెలంగాణ, బెంగళూరు, గుంటూరు, ముంబైలకు తరలివెళ్లారు. కోసిగి మండలంలో అత్యధికంగా 6వేల కుటుంబాలు వలస బాట పట్టాయి.ఉపాధి పనుల్లో సరైన కూలి దక్కకపోవడంతోనే వలస వెళ్తున్నట్లు వలసదారులు చెబుతున్నారు.

• సమస్యలకు నిలయంగా జిల్లా కేంద్రం

జిల్లా కేంద్రం పలు సమస్యలకు నిలయంగా మారింది. శివారు కాలనీలకు తాగునీటి సమస్య పట్టిపీడిస్తోంది. కల్లూరుతో పాటు నూతనంగా నగర పాలక సంస్థ పరిధిలోకి వచ్చి చేరిన గ్రామాలలో నీటి సమస్య తీవ్రంగా ఉంది. పట్టణంలోని ప్రధాన ప్రాంతాల్లో కూడా రెండు, మూడు రోజులకు ఒక సారి నీటిని వదులుతున్నారు. నగరంలోని చాలా ప్రాంతాల్లో పారిశుధ్యం అధ్వాన్నంగా మారింది. ఎక్కడి చెత్త అక్కడే దర్శనమిస్తోంది. వర్షాలు వస్తే మురుగు నీరు నేలపై పారుతున్నాయి. నగర జనాభాకు అనుగుణంగా పారిశుద్ధ్య కార్మికులు లేకపోవడంతోనే ఈ సమస్య నెలకొంది.

• సాగు, తాగునీటికి తిప్పలే

ఆలూరు నియోజకవర్గంలో రైతులు వర్షాధారంపై ఆధారపడి జీవిస్తారు. సాగు నీరు లేక పోవడం, సకాలంలో వర్షాలు లేక రైతులు, వ్యవసాయ కార్మికులు ఎక్కువగా సుదూర ప్రాంతాలకు వలసలు వెళుతున్నారు. తాగు నీటి కోసం ఎల్ఎల్‌సి, హెచ్ఎల్‌సి నుండి ఎత్తిపోతల ద్వారా నియోజకవర్గ ప్రజలకు తాగునీరు అందుతుంది. వర్షాకాలంలో వారానికి ఒకసారి, వేసవిలో 15 రోజుల నుండి 20 రోజులకు నీరు అందిస్తారు. నీటి సమస్య పరిష్కారానికి వామపక్షాల పోరాటంతో చిప్పగిరి మండలంలో 2008లో నగరడోన రిజర్వాయర్‌కు వైఎస్ రాజశేఖర్ రెడ్డి శంకుస్థాపన చేసి వదిలేశారు. దానితో పాటు హాళహర్వి మండలంలోని వేదవతి రిజర్వాయర్ పూర్తి అయితే నియోజకవర్గంలో సాగు, తాగు నీటి సమస్య పరిష్కారం అవుతుంది.

ఉత్తిపోతలుగానే వేదవతి ఎత్తిపోతలు

కరవుకు నిలయమైన ఆలూరు ప్రాంతంలో పొలాలు పచ్చబడాలన్న ఉద్దేశంతో వేదవతి నది పరిధిలో నిర్మించిన ఎత్తిపోతలు ఉత్తిపోతలుగా మారాయి. వేదవతి నది పరిధిలో అమృతాపురం, జె.హొసల్లి, సిద్ధాపురం వద్ద మూడు ఎత్తిపోతల పథకాలు నిర్మించారు. 2008 లో మంత్రి మారెప్ప హయాంలో వీటిని చేపట్టారు. నిర్వహణలో లోపాలు అధికారులు, పాలకులు పట్టించుకోకపోవడంతో పథకాలు ఏడాదికే నిరుపయోగంగా మారాయి.

• ఉన్నత విద్యాసంస్థలకు నిధుల కొరత

ఒకర్నూలు జిల్లా చుట్టూ అనేక విద్యా సంస్థలు ఉన్నప్పటికీ వాటి నిధుల కొరతతో అభివృద్ధి చెందడం లేదు. రాయలసీమ విశ్వ విద్యాలయంలో కొత్త కోర్సులను ప్రవేశపెట్టి ఇక్కడ అనేక విభాగాల్లో ఖాళీగా ఉన్న ప్రొఫెసర్ పోస్టులను భర్తీ చేసి ఉన్నత విద్యాభివృద్ధికి చర్యలు తీసుకోవాలని విద్యార్థి సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి. విశ్వవిద్యాలయ అభివృద్ధికి రూ.500 కోట్ల నిధులను కూడా కేటాయిస్తే మరింత అభివృద్ధి చెందేందుకు అవకాశం ఉంటుందని విద్యార్థులు కోరుతున్నారు.

సిపిఎం నాయకుడు
రామకృష్ణకు పితృవియోగం

ప్రజాశక్తి-కర్నూలు క్రైమ్



సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జి.రామకృష్ణ తండ్రి జి .మద్దిలేటి(95) మంగళవారం తుదిశ్వాస విడిచారు. గత కొద్ది రోజులుగా ఆయన అనారోగ్యంతో బాధపడుతున్నారు. ఈ నేపథ్యంలో ఆయన మంగళవారం రాత్రి 10 గంటలకు కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాలలో చికిత్స పొందుతూ మృతి చెందారు. ఆయనకు ముగ్గురు కొడుకులు, ముగ్గురు కుమార్తెలు ఉన్నారు. రెండో కుమారుడు జి.రామకృష్ణ సిపియం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులుగా, ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి గా పని చేస్తున్నారు. కోడలు ధనలక్ష్మి ప్రస్తుతం పార్టీ నగర కమిటీ సభ్యులుగా మహిళా సంఘం నగర అధ్యక్షులుగా, మనవడు జి.శ్రీధర్ కేతవరం గ్రామ శాఖ కార్యదర్శిగా పనిచేస్తున్నారు. మద్దిలేటి తొలితరం కమ్యూనిస్టు నాయకులు నరసింహయ్యతో కలసి కేతవరం గ్రామంలో పార్టీ అభివృద్ధికి సహాయ సహకారాలు అందించారు. ఆయన సాధారణ రైతుగా, కుటుంబ బాధ్యతలు చూస్తూనే మరోవైపు పార్టీ అభివృద్ధికి తన వంతు సహకారాన్ని అందించారు. తన కుటుంబాన్ని పార్టీకి అంకితంచేసి సేవలందించేలా చైతన్యాన్ని నింపారు. తన తది శ్వాస వరకు పార్టీ పట్ల, పార్టీ నాయకుల పట్ల అత్యంత విశ్వాసాన్ని కలిగి కుటుంబాన్ని ప్రోత్సహించారు. పార్టీలో అనేక ఒడిదుడుకులు ఎదురైనా కేతవరం గ్రామంలో సిపిఎం అభివృద్ధికి కృషి చేశారు. కుటుంబ మొత్తం సిపిఎం నాయకులు గాను, అభిమానులుగా ఉన్నారు. జిల్లా ఇతర ప్రాంతాలకు వెళ్లిన సందర్భంలో అక్కడ పార్టీ కార్యాలయాన్ని వెతుక్కుని వెళ్లి స్థానిక కార్యకర్తలు నాయకులను కలిసి పరామర్శించడం ఆయన నైజంగా ఉండేది.

సిపిఎం నేతల నివాళి

కేతవరం గ్రామంలో జి.మద్దిలేటి భౌతిక కాయానికి సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు ఎంఎ. గఫూర్, రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు కె. ప్రభాకర్ రెడ్డి, జిల్లా కార్యదర్శి డి.గౌస్‌దేశాయ్ పూలమాలలువేసి నివాళు లర్పించారు. సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పిఎస్ రాధాకృష్ణ, టి.రాముడు, నారాయణ, అంజిబాబు, ఆనంద్‌బాబు, జిల్లా కమిటీ సభ్యులు నరసింహ, గురుశేఖర్, నగేష్, విజయ్, నాగన్న డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు రాఘవేంద్ర, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి అబ్దుల్లా, సిపిఎం న్యూ సిటీ కమిటీ నాయకులు సాయిబాబా, సుధాకరప్ప, ఏసు, ప్రజాశక్తి సిబ్బంది ఎల్ల గౌడ్, మధు, మునిస్వామి, గ్రామ నాయకులు వెంకటేశ్వర్లు, రంగస్వామి, సూర్యనారాయణ, బుగ్గరాముడు, వెంకటస్వామి, నాగరాజు, మధుసూదన్ బాబు నివాళులర్పించారు. ఎంఏ.గఫూర్, కె.ప్రభాకర్ రెడ్డి,గౌస్ దేశాయ్ మాట్లాడుతూ మద్దిలేటి కేతవరం గ్రామంలో మన పార్టీ ఉద్యమాభివృద్ధికి ఎంతగానో కృషి చేశారని, ఆయన మృతి రామకృష్ణ కుటుంబానికే కాదు కేతవరం లో సిపిఎం ఉద్యమానికి కూడా తీరనిలోటు అని అన్నారు. మద్దిలేని అంత్యక్రియలు ఆయన స్వగ్రామం కేతవరంలో అభిమానులు, కుటుంబ సభ్యుల మధ్య నిర్వహించారు.

నేడు ఎస్‌సి వర్గీకరణ కమిషన్ రాక

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్

ఎస్‌సి వర్గీకరణకు ఏర్పాటుచేసిన కమిషన్ పర్యటన గురువారం కర్నూలు నగరానికి రానున్నారు. రిటైర్డ్ ఐఎఎస్ అధికారి రాజీవ్‌రంజన్ మిశ్రా జిల్లా యంత్రాంగంతో సమావేశం నిర్వహించి షెడ్యూల్ కులాల సభ్యులు, సంఘాల ద్వారా వినతి పత్రాలను స్వీకరించనున్నారు. కలెక్టరేట్లోని సునయన ఆడిటోరియంలో మధ్యాహ్నం రెండున్నర గంటలకు ఆయా ప్రయాసంఘాల నుండి వినతి పత్రాలను స్వీకరించనున్నారు.

బిఎస్‌ఎన్‌ఎల్ వినూత్న ఆఫర్లు

ప్రజాశక్తి - కర్నూలు కార్పొరేషన్

భారత ప్రభుత్వ రంగ టెలికాం సంస్థ భారత్ సంచార్ నిగమ్ లిమిటెడ్(బిఎస్ఎన్ఎల్) నూతన సంవత్సరం సందర్భంగా వినూత్న ఆఫర్లు , సర్వీసులను వినియోగదారులకు అందజేస్తుందని కర్నూలు జిల్లా టెలికాం జనరల్ మేనేజర్ జి .రమేష్ తెలిపారు. బుధవారం బిఎస్ఎన్ఎల్ జిఎం కార్యాలయంలోని సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో నూతన సంవత్సర దినోత్సవం సందర్భంగా వినియోగదారులకు , ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. జనరల్ మేనేజర్ మాట్లాడుతూ కర్నూలు జిల్లా వ్యాప్తంగా ఉన్న 210 ఒఎల్‌టిఇలతో సుమారు 16,400 భారత్ ఫైబర్ (ఎఫ్‌టిటిహెచ్) కస్టమర్లకు జిల్లా వ్యాప్తంగా ఉన్న వినియోగదారులందరికీ నాణ్యమైన సేవలను అందిస్తున్నామని తెలిపారు. త్వరలోనే మిషన్ 20 కె.నినాదంతో మా టెలికామ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ప్రొవైడర్స్ , బిఎస్ఎన్ఎల్ ఉద్యోగుల సమిష్టి కృషితో 20వేలకు ఎఫ్‌టిటిహెచ్ కనెక్షన్లను అతి త్వరలోనే వినియోగదారులకు ఇస్తామని తెలిపారు.

4జి సేవలు ప్రారంభం: కర్నూలు , నంద్యాల జిల్లా వ్యాప్తంగా ఉన్న సుమారు 346 మొబైల్ టవర్లల కు గాను 303 టవర్లను 4జి టవర్లలగా మార్చామని తెలిపారు. ఇందులో ఇంతవరకు ఏ టెలికాం ఆపరేటర్ కూడా మొబైల్ సేవలను



మాట్లాడుతున్న రమేష్

అందివ్వని 7 ప్రాంతాలైన ప్యాపిలి మండలంలోని వెన్నలంపల్లి, బనగానపల్లి మండలంలోని కటిక వాణి కుంట మరియు రామతీర్థం, ఆస్పరి మండలంలోని యాటకల్లు , దేవనకొండ మండలంలోని పులికొండ , హాలహరి మండలంలోని విరుపాపురం, పెద్దకడబూరు లో మండలంలోని దొడ్డి మేకల పల్లి ప్రాంతాలలో మొబైల్ టవర్లను కొత్తగా 4జి శాచ్యురేషన్ ప్రాజెక్టు కింద ఏర్పాటు చేశామని తెలిపారు. వినియోగదారులు అందరూ తమ పాత సిమ్ కార్డులను 4జి సిమ్ లోకి అప్ గ్రేడ్ చేసుకొని ఇకవైసి చేసుకోవలసిందిగా విజ్ఞప్తి చేశారు.

నూతన సంవత్సర కొత్త ఆఫర్లు : బిఎస్ఎన్ఎల్ ఎఫ్‌టిటిహెచ్ సర్వీస్ లలో కొత్తగా భారత్ ఫైబర్ త్రైమాసికం , అర్థ సంవత్సరం బ్రాడ్‌బ్యాండ్ ప్లాన్లను ప్రవేశపెట్టామని తెలిపారు. ఫైబర్ ఎంట్రీ క్వార్టర్లీ ప్లాను కింద రూ.999 తో 25 ఎంబిపిఎస్ స్పీడుతో 1200 జిబి వరకు , ఫైబర్ ఎంట్రీ అర్థ సంవత్సరం ప్లాన్ కింద రూ.1999తో 25 ఎంబిబిఎస్ స్పీడుతో 1300 జిబి వరకు అన్ని గ్రామీణ , పట్టణ ప్రాంతాల వారికి అందజేస్తామని తెలిపారు. అతి తక్కువ ధరకే అత్యధిక స్పీడు , ఒటిసి సర్వీసులను అందించడానికి బిఎస్ఎన్ఎల్ సరికొత్త ప్లాన్ 'ఫైబర్ బేసిక్ ఓటిటి" ప్రవేశపెట్టింది. కేవలం రూ. 599 లకే 75 ఎంబిపిఎస్ స్పీడుతో 4000 జిబి వరకు , ఉచితంగా డిస్నీ ప్లస్ హాట్ స్టార్ సూపర్ ప్లాన్ ఓటిటి సర్వీస్ లను ఇస్తున్నామని తెలిపారు. ఫైబర్ నెట్ యూజర్ల కోసం 18004444 వాట్సాప్ చాట్‌బాట్ ప్రారంభించామని,ఈ అవకాశాల్ని ప్రజలు వినియోగించుకోవాలని కోరారు.

బిఎస్ఎన్ఎల్ వైఫై రోమింగ్ సేవలు: బిఎస్ఎన్ఎల్ ఎఫ్‌టిటి హెచ్ నెట్వర్క్ ద్వారా కొత్త సర్వీసును 'బిఎస్ఎన్ఎల్ వైఫై' సర్వీసును ప్రారంభించిందని కర్నూలు బిజినెస్ ఏరియా జనరల్ మేనేజర్ జి.రమేష్ తెలిపారు. ఈ సృజనాత్మక సర్వీసు ద్వారా బిఎస్ఎన్ఎల్ ఎఫ్‌టిహెచ్ కస్టమర్లు పాన్ ఇండియా రోమింగ్ లో కూడా ఇంటర్నెట్ సర్వీసును ఎటువంటి అంతరాయం లేకుండా పొందవచ్చని తెలిపారు. ఎఫ్‌టిటిహెచ్ కస్టమర్లు ఎంపిక చేసిన వైఫై హాట్‌స్పాట్ల దగ్గర కూడా హై స్పీడ్ వైఫై కనెక్టివిటీని పొందవచ్చని తెలిపారు. బిఎస్ఎన్ఎల్ తీసుకున్న ఈ చొరవ డిజిటల్ మౌలిక సదుపాయాలను మెరుగుపరచడంలో,ఇంట్లో లేదా ప్రయాణంలో ఉన్న ఎఫ్టిహెచ్ వినియోగదారులకు అంతరాయం లేని ఇంటర్నెట్ కనెక్టివిటీని పొందవచ్చని తెలిపారు. మనసున్న దాతలకు బిఎస్ఎన్ఎల్ కొత్త స్కీమ్ 'విద్యామిత్రం'ను వినియోగించుకోవాలన్నారు. డిప్యూటీ జనరల్ మేనేజర్ కె.రాజేశ్వర రావు, ఐఎఫ్ఎ డి. శ్రీలత , ఎజిఎం ఆపరేషన్ పి. శ్రీనివాసరావు, ఎజిఎం అడ్మిన్ వి.శ్రీను నాయక్ , ఎజిఎం డోన్ జి.నారాయణస్వామి, ఎజిఎం మొబైల్ ఇన్‌స్టాలేషన్ ఎన్.చంద్రశేఖర్, ఎజిఎం ట్రాన్స్‌మిషన్ జివి .మురళీకృష్ణ , ఎజిఎం ప్లానింగ్ వి. జాన్సన్ , సబ్ డివిజనల్ ఇంజనీర్స్ , ఇతర సిబ్బంది ,విశ్రాంత ఉద్యోగులు, అసోసియేషన్,యూనియన్ నాయకులు పాల్గొన్నారు.



మహాసభల కరపత్రాలను విడుదల చేస్తున్న సురేష్‌కుమార్, రవికుమార్ తదితరులు

5 నుండి కాకినాడలో యుటిఎఫ్ స్వర్ణోత్సవ మహాసభలు

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్

ఈనెల 5 నుండి 8 వరకు కాకినాడలో యుటిఎఫ్ రాష్ట్ర స్వర్ణోత్సవ మహాసభలు జరగనున్నాయని ఆ సంఘం రాష్ట్ర సహాధ్యక్షుడు కె.సురేష్ కుమార్, జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు రవికుమార్, నవీన్ పాటి పేర్కొన్నారు. బుధవారం యుటిఎఫ్ జిల్లా కార్యాలయంలో రాష్ట్ర స్వర్ణోత్సవ మహాసభల కరపత్రాలను రాష్ట్ర సహాధ్యక్షుడు కె.సురేష్ కుమార్, జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు రవికుమార్, నవీన్‌పాటి, జిల్లా సహాధ్యక్షుడు హేమంత్ కుమార్, జిల్లా కార్యదర్శులు తిమన్నా ఇబ్రహీం, దుర్గాప్రసాద్, కాంతారావుతో కలిసి కలిసి ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉపాధ్యాయ రంగ సమస్యల పరిష్కారమే ధ్యేయంగా యుటిఎఫ్ ఉద్యమిస్తుందన్నారు. కాకినాడలో జరుగుతున్న రాష్ట్ర స్వర్ణోత్సవ మహాసభలను సిఎం చంద్రబాబు నాయుడు ప్రారంభిస్తారని తెలిపారు. మహాసభల్లో ప్రధానంగా ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చించి భవిష్యత్ కార్యాచరణ రూపొందిస్తామన్నారు. పాఠశాల ప్రభుత్వ విద్యను బలోపేతం చేయడమే లక్ష్యంగా ఈ మహాసభలలో చర్చించనున్నట్లు పేర్కొన్నారు. మహాసభలకు పెద్ద ఎత్తున యుటిఎఫ్ నాయకులు, కార్యకర్తలు, ఉపాధ్యాయులు తరలిరావాలని కోరారు. యుటిఎఫ్ నాయకులు షౌకత్ అలిఖాన్, నారాయణరెడ్డి , నాగరాజు, నరసయ్య తదితరులు పాల్గొన్నారు.



సారూ..మద్యం దుకాణం మార్చండి...

ప్రజాశక్తి- సి బెళగల్

సి బెళగల్ లో హైస్కూల్ కు, వినాయక డిగ్రీ కాలేజీకి, భార్గవ్ రాయల్ ప్రైవేట్ స్కూల్ కు, ఇళ్ల నివాసాల మధ్య నున్న ఆర్‌కె. మద్యం దుకాణం ను వేరో చోటికి మార్పు చేయండి సారూ అంటూ ప్రజలు కోరుతున్నారు. తాగుబోతుల వీరంగంతో అక్కడ ప్రాంతం ఆందోళన కరంగా ఉందని, రాత్రి ఎనిమిది దాటితే ఇంటర్, పది విద్యార్థులు కూడా సైతం మద్యం కు అలవాటు పడుతున్నారని, పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నిత్యం రద్దీగా ఉండే రోడ్ల వైపుగా మహిళలు, యువతులు, బాలికలు రాకపోకలతో మద్యం బాబుల వెకిలి చేష్టలతో ఇబ్బందిగా మారిందని అధికారులు స్పందించాలని స్థానికులు కోరుతున్నారు.

సిపిఎం నాయకులకు పలువురుశుభాకాంక్షలు

ప్రజాశక్తి-కర్నూలు కార్పొరేషన్

బుధవారపేట 15వ వార్డు పార్టీ సభ్యులు , నాయకులకు 2025 నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతూ సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు ఎంఎ. గఫూర్, సిపిఎం జిల్లా కార్యదర్శి డి. గౌస్ దేశాయ్, సిపిఎం ఓల్డ్ సిటీ నగర కార్యదర్శి ఎం.రాజశేఖర్‌లను కలిసి శుభాకాంక్షలు తెలిపారు. బుధవార్ పేట 15వ వార్డు శాఖ సభ్యులు సిపిఎం నగర కార్యదర్శి వర్గ సభ్యులు కె.రామకృష్ణ ,నగర నాయకులు జి. రమేష్ బాబు, ఎస్. సామేలు, బి. మద్దిలేటి, ఆర్ ఆంజనేయులు, చిన్న అబ్బులు పాల్గొన్నారు.

ఎపి వేర్ హౌస్ హమాలి యూనియన్ కార్మికులు నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని సిఐటియు న్యూ సిటీ నగర అధ్యక్షులు ఆర్. నరసింహులుకు కార్మికులు పూలమాలవేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం సిఐటియు నగర అధ్యక్షులు ఆర్.నరసింహులు కార్మికులందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

జిల్లా వ్యాప్తంగా ఉన్న ఆటో సోదరులకు, అధికారులకు నాయకులకు 2025 ఆంగ్ల నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేస్తున్నట్లు ఎపి ఆటో అండ్ ట్రాలీ డ్రైవర్స్ యూనియన్ సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి కె. ప్రభాకర్ తెలిపారు.



మాజీ ఎమ్మెల్యే ఎంఏ.గఫూర్‌కు శుభాకాంక్షలు తెలుపుతున్న అభిమానులు

మహిళలకు ఉచిత బస్సు ప్రయాణంతో ఆటో డ్రైవర్లకు నష్టం

ం ా ష్ట్ర ం ల ో కూటమి ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానంలో భాగంగా సంక్రాంతి నుంచి మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పిస్తామని ప్రకటించడం వల్ల ప్రయాణికులనే నమ్ముకుని జీవనం సాగిస్తున్న ఆటో డ్రైవర్లను ప్రభుత్వం ఏవిధంగా ఆదుకోనుందో తక్షణమే తెలియజేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు టి.రాముడు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం నూతన సంవత్సరం సందర్భంగా నగరంలోని సుందరయ్య జంక్షన్‌లోని సిఐటియు ఆటోస్టాండ్‌లో నూతన సంవత్సర వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముందుగా ఆ సంఘం జెండాను సిఐటియు న్యూసిటీ అధ్యక్షులు ఆర్.నరసింహులు ఆవిష్కరించి అనంతరం న్యూ ఇయర్ కేకును పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు టి రాముడు నగర ప్రధాన కార్యదర్శి సిహెచ్ సాయి బాబా ఆటో యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి ప్రభాకర్ సిటీ ఆటో యూనియన్ అధ్యక్షుడు ఎస్ .హుస్సేన్ వలీ ఆ స్టాండ్ అధ్యక్షులు పెద్దకర్ణ ,చిన్న కర్ణ లు కలిసి కేక్ కట్ చేసి న్యూ ఇయర్ ని ఆహ్వానించారు.

కోడుమూరు రూరల్: కోడుమూరు సిపిఎం టౌన్ కార్యదర్శి ఆధ్వర్యంలో టి వీరన్న అధ్యక్షతన నూతన సంవత్సర వేడుకలు సిపిఎం కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. సిపిఎం మండల కార్యదర్శి కామర్తిరాజు కేకును కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ప్రజలకు వారు శుభాకాంక్షలు తెలిపారు.



సిపిఎం జిల్లా కార్యదర్శి గౌస్‌దేశాయికి అభిమానుల శుభాకాంక్షలు



నరసింహులుకు సన్మానం



కోడుమూరులో కేక్ కట్ చేస్తున్న వీరన్న

భారాలు, భూ కబ్జాలకు వ్యతిరేకంగా పోరాటం

పిపిఎస్ఎస్ ప్రతిజ్ఞ -పిపిఎస్ఎస్ కార్యాలయంలో న్యూఇయర్ వేడుకలు

ప్రజాశక్తి-కర్నూలు కార్పొరేషన్

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలపై వేస్తున్న వివిధ రకాల భారాలకు వ్యతిరేకంగా పోరాడుతాం అంటూ పట్టణ పౌర సంక్షేమ సంఘం(పిపిఎస్ ఎస్) ముఖ్య కార్యకర్తలు, వివిధ కాలనీల ప్రతినిధులు ప్రతిజ్ఞ చేశారు. పాత బస్టాండ్ సమీపంలో ఉన్న పిపిఎస్ఎస్ కార్యాలయంలో బుధవారం కేక్ కటింగ్ అనంతరం ఆంగ్ల నూతన సంవత్సర వేడుకలు జరుపుకొని ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఎం.నాగరాజు అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో పిపిఎస్ఎస్ రాష్ట్ర నాయకులు ఇరిగినేని పుల్లారెడ్డి మాట్లాడుతూ గత ప్రభుత్వ కాలంలో ప్రారంభమైన చెరువులు భూకబ్జాలు, ఇంటి పన్నులు, కరెంటు చార్జీల పెంపు కొనసాగుతూనే ఉన్నాయని తెలిపారు. కేంద్ర ప్రభుత్వ ఆదేశాలతో స్మార్ట్ మీటర్లు బిగించి ప్రతిరోజు ఎక్కువ డిమాండు, తక్కువనే డిమాండు, సాధారణ డిమాండు పేర్లతో అదనపు విద్యుత్ చార్జీల భారం ప్రజలపై వేయబోతుందన్నారు. ప్రతి ఏటా పెరిగే ఇంటి పన్నులు,ట్రూ అఫ్ కరెంట్ చార్జీలు, అవినీతి విద్యుత్ ఒప్పందాలు రద్దు చేయాలని కూటమి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు



పిపిఎస్ఎస్ కార్యాలయంలో న్యూఇయర్ వేడుకలు



తిక్కారెడ్డికి, సోమిశెట్టి వెంకటేశ్వర్లుకు శుభాకంక్షలు తెలుపుతున్న టిడిపి నాయకులు

సరికొత్త ఆనందాలతో అందరి జీవితాల్లో వెలుగు

ప్రజాశక్తి-కర్నూలు క్రైమ్

నూతన సంవత్సరంలో సరికొత్త ఆనందాలతో అందరి జీవితాలు వెలిగిపోవాలని టిడిపి జిల్లా అధ్యక్షులు పాలకుర్తి తిక్కారెడ్డి అన్నారు. టిడిపి జిల్లా కార్యాలయంలో నిరాడంభరంగా నూతన సంవత్సర వేడుకలను నిర్వహించారు. పాలకుర్తి తిక్కా రెడ్డిని. కుడా చైర్మన్ సోమిశెట్టి వెంకటేశ్వర్లు, రాష్ట్ర ఆర్యవైశ్య కార్పోరేషన్ డైరెక్టర్ నంద్యాల నాగేంద్ర, రాష్ట్ర పార్టీ కార్యదర్శి వై.నాగేశ్వర రావు యాదవ్, రాష్ట్ర లీగల్ సెల్ ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్ తదితరులు వారితో పార్టీ జిల్లాలోని వివిధ నియోజకవర్గాల నుంచి వచ్చిన పార్టీ నాయకులు, కార్యకర్తలు కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. పాలకుర్తి తిక్కా రెడ్డి మాట్లాడుతూ గత 2024 కు వీడ్కోలు పలుకుతూ 2025లోకి విచ్చేయడం శుభపరిణామం అని, ప్రపంచవ్యాప్తంగా ఆంగ్ల నామ నూతన సంవత్సర వేడుకలు జరుపుకోవడం, అందులో భాగంగా జిల్లాలో ప్రజలు అధికారులు నాయకులు కార్యకర్తలు, అభిమానుల మధ్యన నూతన సంవత్సర వేడుకలు జరుపుకోవడం మంచి సంతప్తిని అందిస్తుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నుండి విజయవాడ నగరపాలక సంస్థ నుండి నిధులు తీసుకొని వచ్చి అభివృద్ధి చేస్తామని అన్నారు. ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు.



మెడికవర్ క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న జిల్లా ప్రధాన న్యాయమూర్తి జి.కబర్ధి

'మెడికవర్' నూతన క్యాలెండరు ఆవిష్కరణ

ప్రజాశక్తి-కర్నూలు హాస్పిటల్

మెడివకర్ హాస్పిటల్స్ వారి 2025 నూతన క్యాలెండర్‌నుకర్నూలు జిల్లా ప్రిన్సిపాల్ చీఫ్ జస్టిస్ జి.కబర్ధి ఆవిష్కరించారు. మేడికవర్ హాస్పిటల్స్ క్లస్టర్ హెడ్ మహేశ్వర్ రెడ్డి, మార్కెటింగ్ హెడ్ షైక్ ఖాదర్ బాష పాల్గొన్నారు. జస్టిస్ కబర్ధి మాట్లాడుతూ మెడికవర్ హాస్పిటల్ సేవలను మరింత విస్తరించాలని, మెరుగైన వైద్యం ప్రజలకు అందించి ప్రజల మన్ననలు పొందాలన్నారు. మహేశ్వర్‌రెడ్డి జస్టిస్ కబర్ధికి కృతజ్ఞలు తెలిపారు.



క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న నాయకులు

విద్యా పరిరక్షణకు కృషి

- డిప్యూటీ డిఇఒ వెంకటరమణారెడ్డి

ప్రజాశక్తి - ఆదోని

ప్రభుత్వ పాఠశాల విద్యా పరిరక్షణకు ప్రతి ఉపాధ్యాయుడూ కృషి చేయాలని ఆదోని డిప్యూటీ డిఇఒ వెంకట రమణారెడ్డి కోరారు. బుధవారం డిప్యూటీ డిఇఒ కార్యాలయంలో డిప్యూటీ డిఇఒ వెంకట రమణారెడ్డి, ఎంఇఒలు రాజేంద్రప్రసాద్, శ్రీనివాసులు యుటిఎఫ్ డైరీ, అధ్యాపక దర్శిని, క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. యుటిఎఫ్ డైరీ, అధ్యాపకదర్శిని ఉద్యోగులకు, ఉపాధ్యాయులకు ఎన్నో సందేహాలను నివృత్తి చేస్తుందని తెలిపారు. సమస్యల పరిష్కారానికి దిక్సూచి లాంటిదని చెప్పారు. ఉపాధ్యాయుల సర్వీసుకు సంబంధించి అనేక విషయాలు వీటిలో పొందుపరిచారని తెలిపారు. ఎంఇఒలు రాజేంద్రప్రసాద్, శ్రీనివాసులు మాట్లాడుతూ... నేడు ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులు క్రమశిక్షణరహితంగా తయారవుతున్నారని, ఇది సమాజ పతనానికి దారితీస్తుందని తెలిపారు. విద్యార్థుల్లో నైతిక విలువలు పెంపొందించాలని సూచించారు. యుటిఎఫ్ జిల్లా సహాయ అధ్యక్షులు జీవిత, జిల్లా కార్యదర్శి గాది లింగప్ప, జిల్లా ఆడిట్ కమిటీ కన్వీనర్ శ్రీనివాసులు, జిల్లా ఆడిట్ కమిటీ సభ్యులు రామాంజనేయులు, మల్లికార్జున, ఆదోని మండల అధ్యక్షులు నాగేంద్రుడు, ఆస్పరి మండల కార్యదర్శి బాబు, సీనియర్ నాయకులు కృష్ణమూర్తి, పాపయ్య, జంబులింగయ్య, శివకుమార్ గౌడ్, రంగన్న, లింగన్న, మైముద్దీన్, విష్ణు, నాగేస్, ఎంఆర్‌సి సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజల పక్షాన ప్రజాశక్తి

- టిడిపి నాయకులు వైకుంఠం శివప్రసాద్, జ్యోతి

ప్రజాశక్తి - ఆలూరు

ప్రతి అక్షరం.. ప్రజల పక్షం అనే నినాదంతో ప్రజా సమస్యలే అజెండాగా ప్రజాశక్తి దినపత్రిక పని చేస్తోందని టిడిపి రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ వైకుంఠం శివప్రసాద్, మహిళా నాయకులు జ్యోతి తెలిపారు. బుధవారం 2025 నూతన సంవత్సరం సందర్భంగా ఆలూరు ఆర్అండ్‌బి గెస్ట్ హౌస్‌లో ప్రజాశక్తి క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. అధికార, ప్రతిపక్ష పార్టీల తప్పొప్పులను ఎత్తి చూపుతూ ప్రజలకు చేరవేయడంతో పాటు ప్రజా సమస్యలను ప్రభుత్వం, అధికారం యంత్రాంగానికి పత్రిక ద్వారా చేరవేసి పరిష్కరించేందుకు కృషి చేస్తోందన్నారు. ఆలూరు, హాలహర్వి విలేకరులు కృష్ణ, వీరభద్ర పాల్గొన్నారు.



ప్రజాశక్తి క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న శివప్రసాద్, జ్యోతి

ప్రజాసేవలో మమేకం కావాలి

- వ్యాపారవేత్త విట్టా రమేష్

ప్రజాశక్తి - ఆదోని

సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ ప్రజల్లో మమేకం కావాలని వ్యాపారవేత్త విట్టా రమేష్, ఎన్‌టిఆర్ ఫ్యాన్స్ రాష్ట్ర కన్వీనర్ ముజీబ్ అహ్మద్ తెలిపారు. బుధవారం స్థానిక భీమాస్ మీటింగ్ హాలులో ఎన్‌టిఆర్ సేవా సమితి ఆధ్వర్యంలో 2025 నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. వారు మాట్లాడుతూ... రక్తదానం చేయడం, పేద విద్యార్థుల ప్రోత్సాహకంగా స్టడీ మెటీరియల్, ఆర్థిక సహాయం అందిస్తున్నట్లు తెలిపారు. 25 ఏళ్ల క్రితం నందమూరి వంశం నుంచి కీర్తిశేషులు ఎన్‌టి.రామారావు అంశలో పుట్టిన ఎన్‌టిఆర్ నేడు 25వ వసంతాల్లోకి ప్రవేశించిందని తెలిపారు. నేడు మ్యాన్ ఆఫ్ మాసెస్‌గా ఒక మార్కు సృష్టించి తనదైన నటనతో అన్ని భాషల్లో పాన్ ఇండియా స్టార్‌గా దూసుకు పోతున్నారని కొనియాడారు. నేటి తరం యువ సార్వభౌమ ఎన్‌టిఆర్‌కు ప్రత్యేకంగా నూతన శుభాకాంక్షలు తెలుపుతూ ఈ కార్యక్రమాన్ని ఇంత ఘనంగా జరిపినందుకు ఎన్‌టిఆర్ సేవా సమితి సభ్యులందరికీ శుభాకాంక్షలు తెలిపారు. జిల్లా ఉపాధ్యక్షులు చాంద్, శీను, గుణ, శంకర్, నవీన్ తారక్, చిన్న, రావణ్ నవీన్, మహేష్, గోవిందు, దయా, మల్లేష్, వీరేంద్ర, సతీష్, వెంకటేష్, షాషా వలీ ఉన్నారు.



ఎన్‌టిఆర్ ఫ్యాన్స్ కాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న విట్టా రమేష్

ఘనంగా నూతన సంవత్సర వేడుకలు

ప్రజాశక్తి - చిప్పగిరి

చిప్పగిరిలోని ఎమ్మెల్యే స్వగృహం దగ్గర ఉన్న వైసిపి కార్యాలయంలో నూతన సంవత్సర వేడుకలు ఎమ్మెల్యే విరుపాక్షి, ఎంపిపి జూటూరు హేమలత భర్త, వైసిపి మండల కన్వీనర్ జూటూరు మారయ్య ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. మండలంలోని ఆరు నియోజకవర్గాల్లో ఉన్న ప్రజాప్రతినిధులు, అధికారులు, వైసిపి మండల నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున చిప్పగిరి వైసిపి కార్యాలయానికి చేరుకొని ఎమ్మెల్యే విరుపాక్షికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అందరి సమక్షంలో విరుపాక్షి, జూటూరు మారయ్య కేక్ కట్ చేసి, అనంతరం అందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. పూలమాలల బదులు విద్యార్థులకు ఉపయోగపడే నోటు పుస్తకాలు, ఎగ్జామ్ ప్యాడ్స్ తెచ్చిన నేపథ్యంలో వారందరికీ కృతజ్ఞతలు తెలిపారు. సర్పంచులు, ఎంపిటిసిలు పాల్గొన్నారు.

ఎంపిపికి మండల కార్యాలయ సిబ్బంది శుభాకాంక్షలు

ఎంపిపి జూటూరు హేమలత స్వగృహానికి ఎంపిడిఒ అల్లా బకాష్ ఆధ్వర్యంలో మండల కార్యాలయ సిబ్బంది, ఇఒఆర్‌డి బాలన్న, పంచాయతీ కార్యదర్శులు అంతా వెళ్లి ఎంపిపి జూటూరు హేమలత, మారయ్య దంపతులకు పుష్పగుచ్ఛం ఇచ్చి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.




ఎమ్మెల్యే విరుపాక్షిని, మారయ్యను సన్మానిస్తున్న నాయకులు



ఎంపిపి దంపతులకు శుభాకాంక్షలు తెలుపుతున్న నాయకులు


ఆదోని పట్టణంలో నూతన సంవత్సర వేడుకలు ఘనంగా జరిగాయి. నాయకులకు, అధికారులకు శుభాకాంక్షలు తెలిపేందుకు వచ్చి, పోయే వారితో నివాసాలు, కార్యాలయాల్లో సందడి నెలకొంది. టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి గుడిసె ఆది కృష్ణమ్మ నివాసంలో ఘనంగా నూతన సంవత్సర వేడుకలు జరిగాయి. అనేక మంది టిడిపి నాయకులు, కార్యకర్తలు కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కృష్ణమ్మ మాట్లాడారు. 2025 సంవత్సరం రాష్ట్రంలో ఉన్న ప్రజలందరికీ మేలు జరగాలని, ప్రతి ఒక్కరూ సుఖసంతోషాలతో వర్ధిల్లాలని, ప్రజలందరికీ ఆయురారోగ్యాలు ప్రసాదించాలని ఆకాంక్షించారు. నాయకులు నాగరాజు, గోపాల్, మాధవ్, మురళీ ఉన్నారు. అలాగే కురుబ/కురుమ కార్పొరేషన్ ఛైర్మన్ మాన్వి దేవేంద్రప్ప కార్యాలయంలో నూతన సంవత్సర వేడుకలు ఘనంగా జరిగాయి. కార్యాలయంలో భారీ కేక్ కట్ చేసి ఒకరికొకరు తినిపించుకుంటూ సంబరాలు చేసుకున్నారు. ఆరెకల్ రామకృష్ణ ఉన్నారు. సూరం భాస్కర్ రెడ్డి కార్యాలయంలో ఆయనకు పలువురు శుభాకాంక్షలు తెలిపారు. ఆత్మ మాజీ ఛైర్మన్ ఫక్రుద్దీన్, మాజీ కౌన్సిలర్ రామచంద్ర, సోమశేఖర్ రెడ్డి, మల్లికార్జున, కారుమంచప్ప ఉన్నారు. పట్టణంలోని సిఐటియు కార్యాలయంలో వివిధ కార్మిక సంఘాల నాయకులను కలిసి శుభాకాంక్షలు తెలిపారు. జిల్లా ఉపాధ్యక్షులు ఈరన్న, పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు తిప్పన్న, గోపాల్‌ను పూలమాల, శాలువాతో సన్మానించి కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. ఎపిఎన్‌జిఒస్ ఆధ్వర్యంలో ఆస్పరి రోడ్డులో ఉన్న జీవనజ్యోతి ఆశ్రమంలో అనాథలకు పండ్లు పంపిణీ చేశారు. ఆదోని తాలూకా ప్రెసిడెంట్ ఉషారాణి, సెక్రటరీ బజారి మాట్లాడుతూ... ప్రతేడాది సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు.



ఆదోనిలో కేక్ కట్ చేస్తున్న మాన్వి దేవేంద్రప్ప



ఆదోనిలో కృష్ణమ్మను సన్మానిస్తున్న అభిమానులు



సిఐటియు కార్యాలయంలో...



అనాథలకు పండ్లు పంపిణీ చేస్తున్న సభ్యులు

టిడిపి నాయకుల ఇళ్ల వద్ద

నూతన సంవత్సర సంబరాలు

ప్రజాశక్తి - మంత్రాలయం


టిడిపి జిల్లా అధ్యక్షులు పాలకుర్తి తిక్కారెడ్డి, నియోజకవర్గ ఇన్‌ఛార్జీ ఎన్.రాఘవేంద్ర రెడ్డి ఇళ్ల వద్ద నూతన సంవత్సర వేడుకలు ఘనంగా నిర్వహించారు. బుధవారం నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపేందుకు మండల నాయకులతో పాటు గ్రామాల నాయకులు, కార్యకర్తలు బారులు తీరారు. ఎమ్మిగనూరు పట్టణంలోని తిక్కారెడ్డి ఇంటి వద్ద, మంత్రాలయం మండలం మాధవరం గ్రామంలోని రాఘవేంద్ర రెడ్డి ఇంటి వద్ద అధికారులు, నాయకులు, కార్యకర్తలు గజమాలలు, పూలమాలలు, పుష్పగుచ్ఛాలు అందజేసి అభిమాన నాయకులకు శుభాకాంక్షలు తెలిపేందుకు పోటీ పడడంతో జన సందడి నెలకొంది. టిడిపి మండల అధ్యక్షులు పన్నగ వెంకటేష్ స్వామి, కౌతాళం మండలం నుంచి ఉరుకుంద ఈరన్న స్వామి దేవాలయం మాజీ ఛైర్మన్ చెన్నబసప్ప ధని, అడివప్ప గౌడ్, మంజునాథ్, అమర్‌నాథ్ రెడ్డి, కృష్ణ మోహన్ రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. కోసిగి మాజీ సర్పంచి ముత్తురెడ్డి, సీనియర్ నాయకులు ఉలిగయ్య, సురేష్ నాయుడు, పల్లెపాడు రామిరెడ్డి, బసలదొడ్డి ఈరన్న, చేపల నాగేష్, అశోక్ రెడ్డి, వరదరాజులు శుభాకాంక్షలు తెలిపారు. తిక్కారెడ్డితో పాటు ఆయన సోదరులు శ్రీనివాసులు రెడ్డి, కుమారుడు దివాకర్ రెడ్డికి శుభాకాంక్షలు తెలిపారు. నియోజకవర్గంలోని టిడిపి శ్రేణులు తమ అభిమాన నాయకులు ఎన్.రాఘవేంద్ర రెడ్డి, రఘునాథ్ రెడ్డి, రామకృష్ణారెడ్డి, రాకేష్ రెడ్డి, రాజారెడ్డికి పూలమాలలు వేసి శుభాకాంక్షలు తెలిపి ఫొటోలకు ఫోజులిచ్చారు.

పోలీసు స్టేషన్‌లో...

నూతన సంవత్సర వేడుకలను స్థానిక పోలీసు స్టేషన్‌లో ఘనంగా నిర్వహించారు. సిఐ రామాంజులు, ఎస్ఐ పరమేష్ నాయక్ ఆధ్వర్యంలో వేర్వేరుగా కేక్‌లు కట్ చేసి సీనియర్ ఉద్యోగులకు తినిపించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. పోలీసు సిబ్బంది తమ ఉన్నత అధికారులను శాలువాలతో సన్మానించి, కేకులు తినిపించి శుభాకాంక్షలు తెలిపారు. మాధవరం ఎస్ఐ విజయ్ కుమార్, ఇతర పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.




తిక్కారెడ్డికి, వెంకటేష్ స్వామికి శుభాకాంక్షలు తెలుపుతున్న శ్రేణులు



నాయకులకు శుభాకాంక్షలు తెలుపుతున్న శ్రేణులు



కేక్ కట్ చేస్తున్న సిఐ రామాంజులు, ఎస్ఐ పరమేష్ నాయక్



సిపిఎం జిల్లా మహాసభలో వీరారెడ్డి దంపతులు

ప్రజాశక్తి-ఆదోని రూరల్

గత నెల 29, 30న ఎమ్మిగనూరులో జరిగిన సిపిఎం 23వ జిల్లా మహాసభలో ఆదోని మండలం గణేకల్‌కు చెందిన బి.వీరారెడ్డి, ఆయన భార్య బి.పద్మ ఇద్దరూ ప్రతినిధులుగా హాజరయ్యారు. వీరారెడ్డి 2003లో డివైఎఫ్ఐ కమిటీ సభ్యుడుగా పని చేశారు. 2004 నుంచి గణేకల్ గ్రామ పార్టీ శాఖ కార్యదర్శిగా మూడుసార్లు ఎన్నికయ్యారు. 2018లో సిఐటియు మండల కార్యదర్శిగా బాధ్యతలు స్వీకరించారు. సిపిఎం మండల కార్యదర్శివర్గ సభ్యులుగా సేవలందించారు. నాలుగు సార్లు జిల్లా మహాసభలకు హాజరయ్యారు. ఆయన భార్య బి.పద్మ 2016లో భర్త అడుగుజాడల్లో సిపిఎంలో చేరారు. 2021 నుంచి మండలం మహిళా అధ్యక్షురాలుగా సేవలు కొనసాగించారు. వారికి 2000లో వివాహమైంది.

ఎపిటిఎఫ్ డైరీ, క్యాలెండర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్

ఎపిటిఎఫ్ 2025 క్యాలెండర్ , డైరీని బుధవారం ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షులు హృదయ రాజు ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా హృదయ రాజు మాట్లాడుతూ నూతన సంవత్సరంలో ఉపాధ్యాయులందరికీ మేలు జరగాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఎస్ ఇస్మాయిల్, మరియానందం, జిల్లా గౌరవ అధ్యక్షులు కమలాకర్ రావు, తదితరులు పాల్గొన్నారు.

ప్రజా పరిరక్షణ సమితి క్యాలెండర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్

ప్రజా పరిరక్షణ సమితి 2025 సంవత్సర క్యాలెండర్ ను బుధవారం కర్నూల్ ఎంపీ బస్తిపాటి నాగరాజు ఆవిష్కరించారు. కర్నూలు చల్లా వీధి కాంపౌండ్‌లో ప్రజా పరిరక్షణ సమితి కార్యాలయంలో నూతన సంవత్సర వేడుకలు ఘనంగా జరిగాయి. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డేవిడ్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజు, రాష్ట్ర అధ్యక్షులు కె.బలరాం, గౌరవాధ్యక్షులు పద్మానంద యోగిలు పాల్గొన్నారు. రాయలసీమకు తాగు, సాగు నీరు అందించేందుకు కృషి చేస్తానని కర్నూలు ఎంపీ అన్నారు. అమిలియో హాస్పిటల్ అధినేత డాక్టర్ లక్ష్మి ప్రసాద్, రక్షా హాస్పిటల్ నాగరాజు, న్యాయవాదులు ఎంఆర్‌కృష్ణ, నరసింహులు, చంద్రశేఖర్, డైమండ్ సాజిత్, పాల్గొన్నారు. నాయకులు చోడయ్య, సూరిబాబు, శివమణి, సాధిజ్, కుమార్, సుధాకర్, ఎస్ఎం బాష, డాక్టర్ విశ్వనాథ్, నాలుగవ తరగతి ఉద్యోగులు పాల్గొన్నారు.



ఎపి స్కిల్ డెవలప్‌మెంట్ ఆధ్వర్యంలో

3న జాబ్ మేళా

ప్రజాశక్తి - ఆలూరు

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో ఆలూరు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఈనెల 3న జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు జిల్లా నైపుణ్యాభివృద్ధి సంస్థ అధికారి ఎల్.ఆనంద్ రాజ్ కుమార్, కళాశాల ప్రిన్సిపల్ వి.రమాదేవి తెలిపారు. బుధవారం వారు మాట్లాడారు. ఈ జాబ్ మేళాలో బిఎంఎస్ సెక్యూరిటీస్, ఎస్‌బిఐ లైఫ్ ఇన్సూరెన్స్ కంపెనీలు పాల్గొంటున్నట్లు తెలిపారు. పదో తరగతి, ఇంటర్, ఏదైనా డిగ్రీ చదివి 19-45 సంవత్సరాలలోపు వయస్సు కలిగిన వారు అర్హులని చెప్పారు. ఈ జాబ్ మేళాలో ఎంపికయిన అభ్యర్థులకు నెలకు రూ.16 నుంచి రూ.21 వేల వరకు జీతం ఉంటుందని తెలిపారు. ఈ ఇంటర్వ్యూలకు హాజరయ్యే అభ్యర్థులు కచ్చితంగా విద్యార్హత పత్రాలు జిరాక్స్, ఆధార్ కార్డ్, రెండు పాస్‌పోర్ట్ సైజ్ ఫొటోలతో అర్హత కలిగిన నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈనెల 3న ఉదయం 10 గంటలకు ఇంటర్వ్యూలు ప్రారంభమవుతాయని,ఆసక్తి గల నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఇతర వివరాలకు 9010003132 ఫోన్ నెంబర్‌ను సంప్రదించాలని తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి


ప్రజాశక్తి - పెద్దకడబూరు

మండలంలోని హనుమాపురం సమీపంలో ఎమ్మిగనూరు, ఆదోని రోడ్డులో బుధవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో బోయ వీరేష్ (36) అనే వ్యక్తి మృతి చెందారు. ఎమ్మిగనూరు మండలం పరమాన్ దొడ్డి గ్రామానికి చెందిన బోయ వీరేష్ ఎమ్మిగనూరుకు పని నిమిత్తం వెళ్లారు. తిరుగు ప్రయాణంలో హనుమాపురం వద్ద గుర్తు తెలియని వాహనం ఢీకొని తలకు తీవ్ర గాయాలై అక్కడికక్కడే మృతి చెందారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ నిరంజన్ రెడ్డి తెలిపారు.

ఉత్సాహంగా నూతన సంవత్సర వేడుకలు

ప్రజాశక్తి - ఆలూరు

టిడిపి రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ వైకుంఠం శివప్రసాద్ ఆధ్వర్యంలో నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలు ఉత్సాహంగా నూతన సంవత్సరం వేడుకలు నిర్వహించారు. బుధవారం ఆలూరులో వైకుంఠం జ్యోతి, శివప్రసాద్ స్వగృహం నుంచి డిజె, డప్పులతో భారీ ర్యాలీతో అంబేద్కర్, వాల్మీకి విగ్రహాలకు పూలమాల వేసి నివాళులర్పించారు. ప్రధాన రహదారి గుండా ర్యాలీగా ఆర్అండ్‌బి గెస్ట్ హౌస్‌కు చేరుకొని నాయకులు, కార్యకర్తల నడుమ నూతన సంవత్సర వేడుకలు నిర్వహించారు. కేక్ కట్ చేసి అందరికీ పంచి పెట్టారు. ఈ సందర్భంగా వైకుంఠం శివ ప్రసాద్, జ్యోతి మాట్లాడారు. నియోజకవర్గ ప్రజలందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ నూతన సంవత్సరంలో రైతులందరికీ మంచి పంటలు పండాలని, రైతులు లాభదాయకంగా బాగున్నప్పుడే దేశ, రాష్ట్ర ప్రజలు అందరూ బాగుంటారని ఆయన తెలిపారు. నియోజకవర్గంలో ఉన్న సమస్యలను ఏవైనా సరే తమ దృష్టికి తీసుకొస్తే వెంటనే వాటి పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. నాయకులు, కార్యకర్తలు పుస్తకాలు, పెన్నులు, ప్యాడ్‌లు తీసుకొచ్చి తమ అభిమానాన్ని చాటుకున్నారు. అంతకుముందు దళిత నాయకులు బిల్లేకల్ వెంకటేష్, శేషగిరి, బెంగళూరు కిశోర్, రాజశేఖర్ పూలమాలలతో సన్మానించారు. అన్ని మండలాల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.



వేడుకలు నిర్వహిస్తున్న నాయకులు



ర్యాలీ నిర్వహిస్తున్న నాయకులు

నూతన ఒరవడిని అలవర్చుకోవాలి : సిపిఎం

ప్రజాశక్తి - ఆలూరు

ప్రజా సమస్యలపై పోరాటానికి ఎప్పటికప్పుడు నూతన ఒరవడిని అలవర్చుకోవాలని సిపిఎం ఆలూరు ప్రాంతీయ కార్యదర్శి పి.హనుమంతు, సీనియర్ నాయకులు కెపి.నారాయణ స్వామి తెలిపారు. బుధవారం ఆలూరు జ్యోతి బసు భవన్‌లో నూతన సంవత్సరం సందర్భంగా కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. హోళగుంద నుంచి ధనాపురం వరకు బిటి రోడ్డు నిర్మాణం చేపట్టాలని, హెబ్బటం నుంచి ఆదోని సబ్ కలెక్టర్ కార్యాలయం వరకు కాంగ్రెస్, సిపిఎం, సిపిఐ, ప్రజాసంఘాల ఆధ్వర్యంలో భారీ ఎత్తున పాదయాత్రలో పాల్గొనాలని కోరారు. ఎన్నికల్లో కూటమి ఇచ్చిన వాగ్దానాలు అమలు చేయాలని, వేదవతి, నగరడోన రిజర్వాయర్ నిర్మాణాలు చేపట్టాలని ఆందోళనలు చేపడుతున్నట్లు తెలిపారు. సిపిఎం నాయకులు ఈశ్వర్ గౌడ్, షాకీర్, ఈరన్న, కృష్ణ, మైనా, నాగరాజు, విఠల్, వీరేష్, గోవర్ధన్, పరమేష్ గౌడ్ పాల్గొన్నారు.



కేక్ కట్ చేస్తున్న సిపిఎం నాయకులు

రాఘవేంద్రుని సన్నిధిలో భక్తుల కోలాహలం

ప్రజాశక్తి - మంత్రాలయం

ప్రముఖ ఆధ్యాత్మిక పుణ్యక్షేత్రమైన మంత్రాలయంలో కొలువైన రాఘవేంద్రస్వామిని దర్శించుకునేందుకు వచ్చిన భక్తులతో శ్రీమఠంలో కోలాహలం నెలకొంది. బుధవారం ఆంగ్ల సంవత్సరం సందర్భంగా రాఘవేంద్రస్వామి దర్శనార్థమై దేశంలో ఉన్న వివిధ ప్రాంతాల నుంచి భక్తులు తరలి వచ్చారు. ముందుగా గ్రామ దేవత మంచాలమ్మను, రాఘవేంద్రస్వామి మూల బృందావనాన్ని దర్శించుకొనేందుకు బారులు తీరారు. స్వామి వారికి ప్రత్యేక సేవలు చేయించిన భక్తుల సమక్షంలో రాఘవేంద్రుని బృందావన ప్రతిమకు విశేష పూజలు నిర్వహించి, మంగళ హారతులు ఇచ్చారు. అనంతరం బృందావన ప్రతిమను స్వర్ణ పల్లకిలో ఉంచి మేళ తాళాలు, మంగళ వాయిద్యాల నడుమ శ్రీమఠం ప్రాకారంలో ఘనంగా పల్లకోత్సవం నిర్వహించారు.



ఆలయ ప్రాంగణంలో ఉన్న భక్తులు

శ్రీమఠంలో గద్వాల జిల్లా కలెక్టర్ సంతోష్

ప్రముఖ ఆధ్యాత్మిక పుణ్యక్షేత్రమైన మంత్రాలయంలో కొలువైన రాఘవేంద్రస్వామిని తెలంగాణా రాష్ట్రం గద్వాల కలెక్టర్ బిఎం.సంతోష్ కుటుంబ సభ్యులతో కలిసి దర్శించుకున్నారు. దర్శనార్థం ఆలయం చేరుకున్న వారికి శ్రీమఠం అధికారులు నరసింహ దేశాయ్, రాఘవేంద్ర రావు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. గ్రామ దేవత మంచాలమ్మను, రాఘవేంద్రస్వామి మూల బృందావనాన్ని దర్శించుకొని మంగళ హారతులు స్వీకరించారు. అనంతరం పీఠాధిపతులు శ్రీసుబుధేంద్రతీర్థులు వారికి జ్ఞాపికను అందజేశారు.



సిపిఎం నాయకులకు శుభాకాంక్షలు తెలుపుతున్న శ్రేణులు

అంబరాన్నంటిన నూతన సంవత్సర సంబరాలు

- అధికారులకు, ప్రజా ప్రతినిధులకు శుభాకాంక్షల వెల్లువ

ప్రజాశక్తి - ఆస్పరి

మండలంలో నూతన సంవత్సర వేడుకలు అంబరాన్నంటాయి. బుధవారం వివిధ ప్రభుత్వ కార్యాలయాల్లో కేక్ కట్ చేసి అందరికీ పంచి పెడుతూ 2025 సంవత్సరానికి స్వాగతం పలికారు. మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపిడిఒ గీతావాణి, తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ శివ శంకర్ నాయక్, ఎపిఒ రామకృష్ణ, జగన్నాథ్‌కు సిబ్బంది పూలమాల వేసి సన్మానించారు. వైసిపి మండల మాజీ కన్వీనర్ రామాంజనేయులు వైసిపి నాయకులు, కార్యకర్తలు పూలమాల వేసి శుభాకాంక్షలు తెలిపారు. సుందరయ్య భవనంలో సిపిఎం మండల కార్యదర్శి బాలకృష్ణ, విజేత స్కూల్ కరస్పాండెంట్ మల్లేష్‌ను సిపిఎం మండల కమిటీ సభ్యులు శాలువా కప్పి పూలమాలతో సన్మానం చేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం కేక్ కట్ చేసి అందరికీ పంచిపెట్టారు.



ఎంపిడిఒకు శుభాకాంక్షలు తెలుపుతున్న సిబ్బంది